

రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం, డీసీఎం

చౌకబేరం..!



● నగరంలో చోరీ - పల్లెల్లో అమ్మకాలు ● పెరిగిపోతున్న వాహనదొంగలు ● అత్యధికంగా బెంగళూరులోనే..

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): లక్ష రూపాయల వాహనం 20-30శాతం ధరకే లభిస్తోందంటే ఎవరైనా ఎగిరి గంతేస్తారు. రూ.10వేలకే బైక్ వస్తుంటే ఎవరు కాదంటారు. రాష్ట్రంలో చోరీ చేసిన వాహనాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అలాంటి వాహనాలు కొనుగోలు చేస్తే కేసులతోపాటు వాహనాన్ని కోల్పోవలసి వస్తోంది. రాష్ట్రంలో ద్విచక్రవాహనాల చోరీ పెరిగిపోతోంది. ప్రతినెలా కనీసం 1000 వాహనాలకుపైగానే చోరీ అవుతున్నాయి. ఇవన్నీ పల్లెల్లో ప్రత్యక్షమవుతున్నాయి. గ్రామీణ ప్రజలు మమ్మల్ని అడిగేవారు ఎవరని కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారు. వాహనాలు మాత్రమే చోరీ చేసి విక్రయిస్తే ఒక కేసుతో బయటపడొచ్చు. కానీ ఇతరత్రా నేరాలకు పాల్పడేందుకు ఉపయోగించిన వాహనాలను కొనుగోలు చేస్తే మాత్రం జీవితకాలం కేసులో, శిక్షలు ఎదుర్కోక తప్పదు.

నెలకు వెయ్యికిపైగా చోరీ..!

సమాజంలో సైబర్ నేరాలు పెరిగిన తర్వాత మొబైల్ చోరీలు, దోపిడీలు, ఇళ్ల చోరీలతోపాటు దారి దోపిడీలు తగ్గుముఖం పట్టాయి. కానీ గుట్టు చప్పుడు కాకుండా సైబర్ నేరగాళ్లు ఒక్కచాన్స్‌తో బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్మంతా కాజేస్తున్నారు. సైబర్ నేరాల తరహాలోనే వాహనాల చోరీ కూడా పెరిగిపోయింది. పోలీసుశాఖ సమాచారం ప్రకారమే రాష్ట్రంలో నెలకు సరాసరిన 1000కిపైగా వాహనాలు చోరీ అవుతున్నాయి. 2024లో 11,591 వాహనాలు చోరీ అయ్యాయి. 2025లో మూడు నెలలకు 2500 వాహనాలు చోరీ కాగా మే ఆఖరునాటికి 4070 వాహనాలు చోరీ అయినట్లు తెలుస్తోంది. వాహనాల చోరీలో 50శాతం కేసులు బెంగళూరులోనే నమోదయ్యాయి. 2024లో జనవరి నుంచి జూలై దాకా ప్రతి నెలా వెయ్యి వాహనాలు చోరీ అయ్యాయి. చోరీ అయిన వాహనాలను పరిశీలిస్తే అందులో ద్విచక్రవాహనాలే అధికంగా ఉన్నాయి.



బెంగళూరులోని ఓ కార్యాలయం వద్ద ఆపిన వాహనాలు

తక్కువ ధరకే అమ్మకాలు

సాధారణంగా రూ.70వేల నుంచి రూ.1.30 లక్షల దాకా స్కూటర్ వంటి వాహనాలు ధర పలుకుతుండగా, బైక్‌లు రూ.90వేల నుంచి రూ.2లక్షల దాకా ఉన్నాయి. స్పోర్ట్స్ బైక్ అయితే మరింత ఎక్కువ ధరే పలుకుతోంది. వాహన కొనుగోలుదారులు ఒకేసారి అంతసొమ్ము చెల్లించకుండా రుణాల రూపేన నెలవారీ ఈఎంఐ విధానంలో కొనుగోలు చేస్తున్నారు. ఇలా 70శాతం వాహనాలపై రుణాలు ఉంటాయి. బెంగళూరులో వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తారు. ఇళ్లలో వాహనాలను నిలిపేంతటి స్థలం లేకపోవడం, అపార్ట్‌మెంట్‌ల కారణంగా దాదాపు 95శాతం వాహనాలు రాత్రివేళల్లో రోడ్డుపైనే పార్కింగ్ చేస్తారు. ఇక పగటి వేళల్లో ఆఫీసులు, ఇతరత్రా పనులకు వెళ్లేవారు పార్కింగ్ చార్జీని చెల్లించాల్సి వస్తుందని ఎక్కడ అనుకూలం ఉంటే అక్కడ వదిలేస్తున్నారు. ఇలాంటి వాహనాలనే టార్గెట్ చేసుకున్న దొంగలు దోచుకుపోతున్నారు. బెంగళూరులో చోరీ అయ్యే వాహనాలు రాష్ట్రంలోని సుదూరప్రాంతమైన ఉత్తర కర్ణాటకలోనూ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవా, మహారాష్ట్రల్లో విక్రయిస్తున్నారు. వాహనం ధర మార్కెట్‌లో లక్ష రూపాయలు ఉంటే రూ.30-40వేలు లోపుగానే అమ్ముతుండంతో కొనుగోలు దారులు కొనడానికి ముందుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రవాణా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో వాహనాలను పరిశీలించకపోవడం, పైగా అకస్మిక దాడులు చేయకపోవడంతో వాహనాలను ఏళ్ల తరబడి నడుపుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వాటి రికార్డులు పరిశీలిస్తే అసలు విషయం వెలుగులోకి వస్తోంది.

2024	కేసులు		
జనవరి	1018	డిసెంబరు	923
ఫిబ్రవరి	1025	మొత్తం	11591
మార్చి	1060	**2025**	**కేసులు**
ఏప్రిల్	868	జనవరి	902
మే	1120	ఫిబ్రవరి	926
జూన్	1081	మార్చి	740
జూలై	1062	ఏప్రిల్	832
ఆగస్టు	942	మే	781
సెప్టెంబరు	876	మొత్తం	4070
అక్టోబరు	839	ఏప్రిల్	832
నవంబరు	777	మే	781
		మొత్తం	4070

బెంగళూరులోనే అధికం

రాష్ట్రంలో వాహనాల చోరీలను పరిశీలిస్తే బెంగళూరులోనే 50శాతం వాహనాలు చోరీ అవుతున్నాయి. 2025లో మూడు నెలల్లో 2,500 వాహనాలు చోరీ కాగా అందులో 50శాతం బెంగళూరుకు చెందినవే ఉన్నాయి. బెంగళూరు పోలీసులు తెలిపే ప్రకారం నగరంలో వాహనాల చోరీ అధికమయ్యేందుకు పలు కారణాలు ఉన్నాయన్నారు. పార్కింగ్ ఫీజు నుంచి మినహాయింపుకోసం వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. మాల్‌లు, మెట్రో స్టేషన్‌లు, కమర్షియల్ కాంప్లెక్స్ వంటి ప్రాంతాలలో వాహనాలు చోరీ అవుతున్నాయి. చోరీ అయిన వాహనాలు లభించడం దాదాపు కష్టంగా మారింది. పార్కింగ్ స్థలం, సీసీ కెమెరాలు ఉండే ప్రదేశాలను వదిలి చోరీలు చేస్తున్నారు. ఒక వాహనం మూడు నాలుగు రోజులు రోడ్డుపైనే ఉంటే ఏమాత్రం ఆలోచించకుండా నకిలీ తాళం చెవిని ఉపయోగించడం లేదా హ్యాండిల్ లాక్‌ను నాశనం చేసి చోరీ చేస్తున్నారు. కొందరు పొరుగు రాష్ట్రాలలో విక్రయిస్తుండగా మరికొందరు వాహనాలను విడిభాగాలుగా చేసి ఇతర వాహనాలకు అమర్చి విక్రయిస్తున్నారు. వాహనదారులు పార్కింగ్ ఫీజుకోసం ఆలోచించకుండా నిర్దిష్టమైన ప్రదేశంలోనే పార్కింగ్ చేస్తే చోరీలు కొంత తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు.

దసరాలో ఎయిర్ షోకు

రక్షణమంత్రి సుముఖత

● ఢిల్లీలో సీఎం, డీసీఎం బిజీబిజీ
● ప్రియాంక గాంధీతో శివకుమార్ భేటీ

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): మైసూరు దసరా ఉత్సవాలలో పర్యాటకులు, భక్తులను ఆకట్టుకునేలా ఎయిర్‌షో నిర్వహించాలనే సీఎం సిద్దరామయ్య వినతిని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సుముఖత వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం సిద్దరామయ్య బుధవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను భేటీ అయ్యారు. సెప్టెంబరు ఆఖరులో జరిగే దసరా ఉత్సవాల్లో ఎయిర్‌షో నిర్వహించాలని కోరారు. అనంతరం డీసీఎం డీకే శివకుమార్, మంత్రులు ఎంబీ పాటిల్, జార్జ్, భైరతి సురేశ్‌లతో కలసి సీఎం మీడియాతో మాట్లాడారు. బెంగళూరులో రక్షణరంగానికి సంబంధించిన భూములు అభివృద్ధి పనులకు అవసరమని కోరామన్నారు. హెబ్బాళ నుంచి డెయిరీ సర్కిల్ దాకా నిర్మించే సొరంగమార్గంకు డిఫెన్స్ భూమి కావాలన్నారు. బళ్ళారి రోడ్డుకు అనుబంధమైన ప్యాలెస్ గ్రౌండ్స్‌కు అనుబంధంగా ఉండే రక్షణశాఖ భూముల్లో రోడ్డు నిర్మాణానికి అవసరమని కోరారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఏర్పాటు చేసినట్లు డిఫెన్స్ కారిడార్‌ను కర్ణాటకలోనూ అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. ప్రస్తుతానికి రక్షణమంత్రిని కలిశామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో అపాయింట్‌మెంట్ కోరామని, ఇంకా సాధ్యం కాలేదన్నారు. ఏఐసీసీ ముఖ్యనేత రాహుల్‌గాంధీ నుంచి అప్పాయింట్‌మెంట్ లభించలేదన్నారు. నాలుగు ఎమ్మెల్సీ స్థానాలతోపాటు బోర్డులు, కార్పొరేషన్లలో చైర్మన్, సభ్యులను నియమించే విషయమై గురువారం చర్చిస్తామన్నారు. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ సుర్జేవాలా బెంగళూరు నుంచి ఢిల్లీకి వస్తున్నారన్నారు.

ప్రియాంకగాంధీతో డీసీఎం భేటీ

రెండు రోజులుగా ఢిల్లీలోనే గడుపుతున్న డీసీఎం డీకే శివకుమార్ బుధవారం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీని నివాసంలో భేటీ అయ్యారు. ఆమెతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. డీసీఎం ఢిల్లీ పర్యటనలో ప్రియాంకగాంధీని భేటీ కావడంతో ఇటీవల కొంతకాలంగా సాగుతున్న నాయకత్వ మార్పు విషయమై పార్టీలో చర్చలు జోరందుకున్నాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపొందాక సీఎం ఎంపిక విషయంలో గందరగోళానికి ప్రియాంకగాంధీ కీలకమైన తీర్మానం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న మార్పు చర్చల వేళ, రెండున్నర సంవత్సరం సమీపిస్తున్న తరుణంలో డీసీఎం నేరుగా ప్రియాంకగాంధీతో భేటీ కావడం మరింత హల్‌చల్ చేస్తోంది. అయితే డీసీఎం ఆ విషయంపై మీడియాతో దాటవేశారు.



క్రస్ట్‌గేట్ల గుండా విడుదలవుతున్న వరద నీరు

తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

● ఎగువన వర్షాలు తగ్గుముఖం ● 8 క్రస్ట్‌గేట్లు మూసివేత ● 13 గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల

బళ్లారి గాంధీనగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరద నీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టటడంతో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో బుధవారం అధికారులు 8 క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు 2.5అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు బోర్డు అధికారులు వివరించారు. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసి నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రిని మార్చే పనిలో కాంగ్రెస్ నేతలు బిజీ

● సిద్దరామయ్య సీజనల్ పొలిటీషియన్ ● డీకే శివకుమార్‌ను ఆయన ముఖ్యమంత్రిగా ఒప్పుకోరు ● నాగేంద్ర జైలుకు పోవచ్చు: మాజీ ఎంపీ శ్రీరాములు

బళ్లారి, జూలై 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిని మార్చేందుకు ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. సీఎం సిద్దరామయ్య పదవి నుంచి దిగినా డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు సిద్దరామయ్య మద్దత్తు ఇవ్వడు. ఎందుకంటే సిద్దరామయ్య సీజనల్ పొలిటీషియన్ ఎప్పుడు ఎలా ఉండాలో, రాజకీయ చదరంగా ఎలా ఆడాలో ఆయనకు బాగా తెలుసని మాజీ ఎంపీ బి. శ్రీరాములు అభిప్రాయపడ్డారు. బుధవారం బళ్లారిలోని తన నివాసంలో బీజేపీ కార్పొరేటర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఒప్పందం ప్రకారం రెండున్నరేళ్ల తరువాత సీఎం మార్చాలని, కానీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యేందుకు సిద్దరామయ్య ఒప్పుకోరన్నారు. ఆయన ఆర్ పాటిల్, పరమేశ్వర్, మల్లికార్జున ఖర్గే, సతీష్ జార్కిహోళి. వీరు కాదంటే కృష్ణబైరేగౌడ పేర్లను ప్రతిపాదిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రిని మార్చడానికే కాలం సాగిస్తున్నారని ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సుర్జేవాలా బెంగళూరులో మకాం వేసి ఢిల్లీ రాజకీయం ఆడుతున్నాడన్నారు. సమావేశంలో గుడిగంట హనుమంత, మల్లనగౌడ, వెంకటరెడ్డి. వీరశేఖర్‌రెడ్డి, వెంకటేశులు, బీజేపీ కార్పొరేటల్లు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ శ్రీరాములు

ఎన్నికల్లో ఉపయోగించింది ఎస్టీ నిగమ మండలి సొమ్మే..!

ఎస్టీ నిగమ మండలిలో రూ.189 కోట్లు డబ్బులు డ్రా చేసి నారా భరత్‌రెడ్డి, కంప్లి గణేష్, నాగరాజు, శ్రీనివాసులు, తుకారం, సంతోష్ లాడ్ ఇలా అందరూ ఎమ్మెల్యేలు ఎస్టీ నిగమ మండలి డబ్బులు దుర్వినియోగం చేశారని శ్రీరాములు ఆరోపించారు. ఎస్టీ నిగమ మండలిలో జరిగిన అక్రమాల్లో నాగేంద్రకు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు. బళ్లారి పాలికెలో అభివృద్ధి పనులు జరగం లేదని, బీజేపీ కార్పొరేటర్లు ఉండే ఏరియాకు నిధులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికే నగర పాలికె సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు లేక రోడ్డున ఎక్కారన్నారు.

గుండెకు హత్తుకునేలా..

● పాఠ్యాంశంగా గుండెపోట్లకు కారణాలు
● వచ్చే ఏడాది శ్రీకారం చుట్టనున్న విద్యాశాఖ
● చామరాజనగర్ జిల్లాలో నాలుగో తరగతి విద్యార్థి గుండెపోటుతో మృతి



బెంగళూరు, జూలై9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గుండెపోటు మరణాలు పెరిగిపోతున్న తరుణంలో వివిధ రకాలుగా చైతన్యం తీసుకురాదలచిన ప్రభుత్వం ఓ పాఠ్యాంశంగా కూడా పొందుపరచాలని ఆలోచిస్తోంది. ఇటీవల కొన్ని రోజులుగా యువత గుండెపోటుతో మృతి చెందుతున్న తరుణంలో ఓ పాఠ్యాంశాన్ని పొందుపరచాలని ప్రభుత్వం కసరత్తు జరుపుతోంది. పాఠ్యాంశంగా ఉంటే లక్షలాదిమంది విద్యార్థుల ద్వారా కోట్లాదిమంది ప్రజలకు సమాచారం చేరనుందని, ప్రభుత్వం ఆలోచనగా ఉంది. ఇందుకోసం విద్యానిపుణుల కమిటీ తీసుకునే చర్యలపై సీఎం సిద్దరామయ్యతో సమాలోచనలో జరపదలిచామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. ఇప్పటికే అకస్మిక, గుండెపోటు మృతులకు పోస్టుమార్టం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేట్ ఆసుపత్రులలో గుండె జబ్బు అనుమానాలు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలిపారు.

గుండెపోటుతో విద్యార్థి మృతి

చామరాజనగర జిల్లాలో గుండ్లుపేట పట్టణం కురబగేరి ప్రాథమిక పాఠశాలలో నాల్గోతరగతి విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. మనోజ్‌కుమార్ (10) మృతి చెందిన విద్యార్థి. బుధవారం పాఠశాలలో కూర్చున్నప్పుడు ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశాడు. విద్యార్థి మనోజ్ కుమార్‌కు రెండేళ్లగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. మైసూరు జయదేవ, అపోలో ఆసుపత్రుల్లో చికిత్సలు పొందినట్టు డీడీపీఐ రామచంద్ర రాజె అరస్ ప్రకటించారు.



మనోజ్‌కుమార్ (ఫైల్)



ఫ్రీడంపార్కులో ఏఐటీయూసీ తదితర సంఘాల సభ్యుల నిరసన

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడండి

● ఉద్యోగులు, సంఘాల నాయకుల డిమాండ్ ● ఎరుపెక్కిన ఫ్రీడం పార్క్

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర కార్మికసంఘాల సమాఖ్య పిలుపు మేరకు భారత్‌బంద్‌లో భాగంగా వివిధ కార్మికసంఘాలు నగరంలోని ఫ్రీడంపార్కులో ఆందోళన చేపట్టాయి. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇస్తున్నారని ఆందోళన సాగింది. ఉప్పారపేట పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్‌ల మీదుగా ఫ్రీడంపార్క్‌కు ర్యాలీగా చేరారు. భారత్‌బంద్‌లో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా అంతరాయం జరగలేదు. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేశాయి. కార్మికసంఘాలతోపాటు వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు భాగస్వామ్యులయ్యారు. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఎస్‌యూడబ్ల్యూఏ, హెచ్‌ఎంఎస్, ఏఐయూటీయూసీ, ఏఐసీసీటీయూ, ఎల్‌పీఎఫ్, యూటీయూసీ, టీయూసీసీ సంఘాల సభ్యులు ఆందోళనలో పాల్గొన్నారు. బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు. రోడ్డు రవాణా సంస్థలు యథావిధిగా పనిచేశాయి. పది కార్మికసంఘాల పిలుపుతో సాగిన బంద్ బెంగళూరులో కేవలం రెండు రోడ్లపై ప్రభావం చూపింది. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడుతూ కార్మికులందరికీ కనీసవేతనం అమలు చేయాలని, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4 చట్టాలను తిరస్కరించాలని, కేంద్రం కొత్త నిబంధనలతో కార్మికసంఘాలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేకుండా చేశారన్నారు. కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసి రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. టౌన్‌హాల్ వద్ద ముందు జాగ్రత్తగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫ్రీడం పార్క్ ఎరుపెక్కిపోయింది. ఎర్రజెండాలతో ఉద్యోగులు నిరసనలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్‌పై భార్య, కుమార్తె ఫిర్యాదు

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): చన్నపట్టణ కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్‌కు వ్యతిరేకంగా భార్య, కుమార్తెలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. కేపీసీసీ కార్యాలయంలో బుధవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ రణదీప్‌సింగ్ సుర్జేవాలాను వారు భేటీ అయ్యారు. యోగేశ్వర భార్య మాళవిక సూలంకి, కుమార్తె నిశాలు ఫిర్యాదు చేశారు. తమ కుటుంబాన్ని తరచూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. పదే పదే కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. చట్టపరంగా తాము దూరం కాలేదని, అయినా మానసికంగా హింసిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమకు ఇబ్బంది కలిగించకుండా ఉంటే చాలంటూ విన్నవించారు. సీపీ యోగేశ్వర్ బీజేపీలో కొనసాగుతున్నప్పుడే కుమార్తె నిశా కేపీసీసీ అధ్యక్షుడు, డీసీఎం డీకే శివకుమార్‌ను భేటీ అయిన విషయం తెలిసిందే. అప్పట్లోనే నిశా కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నం చేశారు. అందుకు డీకే శివకుమార్ స్పందించి తండ్రికి వ్యతిరేకంగా పోరాటం సరికాదని, పెళ్లి కావాల్సి ఉందని మందలించారు. యోగేశ్వర్ బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ నుంచి చన్నపట్టణ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు.

హాస్టల్‌పై దాడి
● 25 మంది మేఘాలయ బాలికల రక్షణ
7
కేపీసీసీ కార్యదర్శి గుర్రప్పనాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేత

ఆశల ఊసులు..!

పుట్టపర్తి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా పారిశ్రామికాభివృద్ధికి శ్రీకారం చుట్టిన దార్శనికుడు సీఎం చంద్రబాబునాయుడు. అంతర్జాతీ య కార్ల దిగ్గజం కియ రాకతో అనేక అనుబంధ పరిశ్రమలు, కేంద్ర సంస్థలు జిల్లాకు వచ్చాయి. దీంతో జిల్లాలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. నిధులు లేక కునారిల్లుతున్న హంద్రీనీవాకు టీడీపీ పాలనలోనే మోక్షం కలిగింది. దీంతో ఉమ్మడి జిల్లాలో చెరువులకు జలకళ వచ్చింది. బీళ్లుగా ఉన్న భూములు పచ్చని పంటలతో సస్యశ్యామలం అయ్యాయి. ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనతో నీరసించిన పలు రంగాలు ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో కోలుకుంటున్నాయి. జిల్లాను వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఇక్కడి ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆశలు పెట్టుకున్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో భాగంగా గురువారం జిల్లాలోని కొత్తచెరువుకు ముఖ్యమంత్రి వస్తున్నారు. ఈక్రమంలో ఆయన జిల్లాకు ఏమి వరాలు ప్రకటిస్తారోనని ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో మడకశిర నుంచి కదిరి దాకా రాప్తాడు నుంచి హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి వరకు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన భూములున్నాయి. లక్ష ఎకరాలకు పైగా అసైన్డ్, ప్రభుత్వ భూములు ఉన్నాయి. జిల్లా సరిహద్దుకు సమీపంలో కర్ణాటకలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. జాతీయ రహదారి 44 జిల్లా మీదుగా వెళ్తోంది. ఇలాంటి అనుకూలతలు ఉన్న జిల్లా అభివృద్ధికి టీడీపీ పాలన(2014-1)లో ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పారిశ్రామిక

హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. ఏపీఐఐసీ ద్వారా అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేయించారు. ఈనేపథ్యంలో కర్ణాటకతో పోలిస్తే జిల్లాలో భూముల ధరలు తక్కువగా ఉండటం, హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలతో నీటికి ఇబ్బంది లేకపోవడం, మెరుగైన రహదారులు ఉండటంతో పారిశ్రామికవేత్తల చూపు జిల్లా పడింది. మరిన్ని పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవనున్నాయి.

35వేల ఎకరాల భూ సేకరణ

నేడు అనంతకు సీఎం చంద్రబాబు

జిల్లాలో ఇప్పటికే ఐదు పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుకు 35వేల ఎకరాల భూ సేకరణకు వేగం పెంచారు. జిల్లాలో రూ. 11920 కోట్ల పెట్టుబడులతో రెండు ఎనర్జీ ఉత్పత్తి సంస్థలు ఏర్పాటుకు ముందుకు రాగా 4130 మంది ఉపాధి అవకాశం కల్పించే ప్రాజెక్టులు ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. జిల్లాలో బొండాడ ఇంజనీరింగ్ సంస్థ 2000 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈప్రాజెక్టును రూ. 9000 కోట్ల పెట్టుబడితో 3900 మందికి ఉద్యోగ అవకాశలు కల్పించేలా ఏర్పాటు చేయనున్నారు. గత ఏడాది నుంచే జిల్లాలో 41 పరిశ్రమలకు 1056 ఎకరాల భూముల కేటాయించారు. ఇప్పటికే జిల్లాలో 8678 ఎంఎస్ఎంఈలతో 54847 మందికి, 48 మధ్య తరహా పరిశ్రమలతో 25682 మందికి, 18 భారీ పరిశ్రమలతో 65వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి లభిస్తోంది. ఉమ్మడి జిల్లాతోపాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి ఉపాధి కోసం జిల్లాకు క్యూకట్టారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం మరింత ఊతమిస్తే పారిశ్రామికంగా జిల్లా మరింత దూసుకెళ్లడం తథ్యం.

నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

జిల్లాలో ఆగిపోయిన సాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీరు ఇచ్చే జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు కాలువ గట్టుకు ఇరువైపులా లైనింగ్ కోసం రూ. 930.70 కోట్లు కేటాయించింది. వందరోజుల్లో పూర్తి చేయాలన్న లక్ష్యంతో 230 కిలోమీటర్ల లైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయి. చిలమత్తూరు, గోరంట్ల మండలాలకు తాగు, సాగు నీరు అందించేందుకు మడకశిర ఉప కాలువ పనులు చేపట్టాల్సి ఉంది. మడకశిర ఉపకాలు వెడల్పు, లైనింగ్‌తోపాటు హంద్రీనీవా బైపాస్ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. పుట్టపర్తి నియోజకవర్గానికి సాగునీరిచ్చే 193 చెరువుల ఎత్తిపోతల పనులు వేగం పెంచాలి. రాప్తాడు నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు హంద్రీనీవా కింద గత వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లను నిర్మించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. ముదిగుబ్బ మండలంలో చేపట్టిన జిల్లేడుబండ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆ మండల ప్రజలు కోరుతున్నారు.

సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కోసం..

ఇది 42 రకాల ఉద్యాన పంటల సాగుకు అనుకూలమైన జిల్లా. టమోటా, మామిడి, అరటి, దానిమ్మ, పంటలు ఎగుమతుల్లో జిల్లాకు అగ్రస్థానం లభించింది. అయితే కొన్నేళ్లుగా అతివృష్టి, అనావృష్టితో ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాల్సి ఉంది. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాధార భూములున్న నేపథ్యంలో హంద్రీనీవా పథకాన్ని పొడిగించి మరిన్ని రిజర్వాయర్లు నిర్మించాలని రైతులు కోరుతున్నారు. రైతుకు చేయూత ఇచ్చే పథకాలను అందించి, వ్యవసాయాన్ని పండుగలా చేయాలని కోరుతున్నారు. కాగా జిల్లా యువతకు సమగ్ర నైపుణ్య శిక్షణ ఇప్పించాలని, లేపాక్షి నాలెడ్జి భూములకు బంధ విముక్తి కల్పించాలని జిల్లా ప్రజలు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు.

విద్య, వైద్యం అభివృద్ధిపై ఆశలు

ఉన్నత విద్య కోసం జిల్లాలోని విద్యార్థులు ఉమ్మడి అనంతతో పాటు ఇతర జిల్లాలకు పరుగులు పెటాల్సి వస్తోంది. మెరుగైన వైద్యం కోసం కూడా ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలో ఉన్నత విశ్వవిద్యాలయాలతోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు చేసి మూడేళ్లు దాటినా పక్కాభవనాలు లేక పరాయి పంచనే పాలన సాగిస్తోంది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరుతున్నారు. ప్రాచీన కట్టడాలు, ఆలయాలు, ప్రకృతి అందాలకు నెలవైన జిల్లాలో టూరిజాన్ని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విమానాశ్రయాన్ని పబ్లిక్ ఎయిర్ పోర్టుగా చేసి పౌరవిమానాశ్రయ సేవలు ఎలా ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేపట్టాయి. దీన్ని సఫలం చేసి ఎయిర్ కనెక్టివిటీని పెంచాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నేడు బడిలో పండుగ

కొత్తచెరువు, జూలై 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిన పెడుతోంది. బడుల నిర్వహణలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు ప్రతి ఏటా ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహిస్తోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాలలను మరింత బలోపేతం చేసేలా చర్యలు చేపట్టింది. సమష్టి కృషితో బడుల్లో నాణ్యమైన విద్య, పథకాల అమలులో పారదర్శకత, అభివృద్ధి పనుల వేగవంతం చేయడానికి దోహదపడేలా మెగా పీటీఎం-2 కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గురువారం కొత్తచెరువులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. జూనియర్ కళాశాలలో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మాధవి, ఆమె పిల్లలు పి.బాలు (ఎనిమిదో తరగతి), నరసమ్మ (ఏడో తరగతి), బేబీ (ఐదో తరగతి), సన (మూడో తరగతి)తో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 20 మంది, వారి తల్లిదండ్రులతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు మ్యూజికల్ ఛైర్స్, తాడు లాగడం వంటి ఆటల పోటీల్లో పాల్గొంటారు. బహిరంగ సభలో మెగా పేరెంట్స్ సమావేశం జరుగుతుంది. తరువాత ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 120 మందితో సహపంక్తి భోజనాన్ని చేయనున్నారు. ఇందులో 40 మంది ఉపాధ్యాయులు, 40 మంది బాలికలు, 40 మంది బాలురు ముఖ్యమంత్రితో సహపంక్తి భోజనాలు చేయనున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 2,516 ఉండగా ఇందులో 2,19,638 మంది విద్యార్థులు చదువుతున్నారు.

తల్లి పేరుతో ఒక మొక్క

తల్లిపేరుతో ఒక మొక్క (ఏక్ పేడ్ మాకే నామ్) నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రతి విద్యార్థి నాటి పెంచేందుకు అవసరమైన మొక్కలను పంపిణీ చేయనున్నారు. వాటిని విద్యార్థులు ఇంటి వద్ద లేదా పాఠశాల్లో నాటి సంరక్షించాల్సి ఉంటుంది. ఇందుకు గాను విద్యార్థులకు గ్రీన్‌పాస్‌పోర్టు విద్యాశాఖ అధికారులు ఇస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మొక్కను పరిశీలించి విద్యార్థులకు గ్రేస్ పాయింట్లు కేటాయిస్తారు.

నేటి మధ్యాహ్న భోజన మెనూ ఇదే..

ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో భాగంగా గురువారం మెనూ ప్రకారం.. వెజిటబుల్ రైస్, పలావ్, బంగాళదుంప కూర్మా, ఉడికించిన గుడ్డు, రాగి జావా విద్యార్థులకు అందించనున్నారు. ఈ ఆహార పదార్థాలను విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భుజించనున్నారు.

విద్యార్థుల ప్రగతిపై ప్రోగ్రెస్ కార్డులు

మెగా పేరెంట్ టీచర్ సమావేశం జరిగే రోజునే తమ పిల్లలు పాఠశాలల్లో విద్యలో ఎలా ఉన్నారు, వారి ప్రవర్తనశైలిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చదువులో పాటించాల్సిన నియమాలను ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందిస్తారు. ఎస్ఎస్ఏ ద్వారా ముద్రించిన కార్డులను ఇవ్వనున్నారు. విద్యార్థులు ఏ రంగంలో మక్కువ చూపుతున్నారు, ఆరోగ్య పరీక్షలు, పిల్లలు ఇళ్ల వద్ద ఎలా చదువుతున్నారు వంటి విషయాలతో పాటు తల్లిదండ్రుల అభిప్రాయాలను ఈ కార్డుల ద్వారా పంచుకోనున్నారు.

నలుగురు పిల్లలకు తల్లికి వందనం


ప్రభుత్వం అందించిన తల్లికి వందనం పథకం కింద నలుగురు పిల్లలకు కలిపి రూ.52వేలు ఖాతాలో జమ అయింది. నా పిల్లలు బాలు 8వతరగతి, నరసమ్మ 7వతరగతి, బేబి 5వతరగతి, సన 3వ తరగతి చదువుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో మా పిల్లల్లో ఒకరికి మాత్రమే అమ్మఒడి నగదు జమ అయింది.

- మాధవి, తల్లి, కొత్తచెరువు

బడులు తెరవగానే పుస్తకాల పంపిణీ

బడులు తెరవగానే ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వం అందించింది. జిల్లా వ్యాప్తంగా 12,26,760 పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు 8,39,762, డిక్షనరీలు 27,987, బ్యాగులు 1,39,948, షూలు 1,40,241, యూనిఫామ్ మూడుజతలు 1,39,948 మందికి, బెల్టులు 98,764 మందికి పంపిణీ చేసింది. వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..



కొత్తచెరువు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్తచెరువు పర్యటన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఆయన గురువారం ఉదయం 8 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి 8-10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 8-15 గంటల బయలుదేరి 9 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరతారు. 9-10 గంటలకు అక్కడి నుంచి బయలు దేరి రోడ్డు మార్గాన 9-25 గంటలకు కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వస్తారు. 9-30 నుంచి 9-55 గంటల వరకు తల్లి, పిల్లలతో సంభాషణ కార్యక్రమం ఉంటుంది. 9-55 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు నడిచి వెళతారు. 1 గంట వరకు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. 1 గంటకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు కాలినడక వెళ్లి అక్కడి నుంచి 1-10 గంట ప్రశాంతి నిలయం చేరుకుంటారు.

1-15 గంటల నుంచి 2-15 వరకు ప్రశాంతి నిలయాన్ని సందర్శిస్తారు. 2-15 గంటలకు ప్రశాంతి నిలయం నుంచి రోడ్డు మార్గాన పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. 2-35 గంటలకు విజయవాడకు విమానంలో బయలు దేరివెళతారు.

నారా లోకేశ్ షెడ్యూల్ ..

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం రాత్రి పుట్టపర్తి మండలం కప్పలబండ వద్ద ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి చేరుకున్నారు. గురువారం ఉదయం 9-15 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 9-30 గంటలకు చేరుకుంటారు. 10 గంటల నుంచి 2 గంటల వరకు మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తిరిగి విజయవాడకు బయలుదేరి వెళతారు.

అయ్యో..! చంద్రప్ప



చంద్రప్ప ఆధార్‌కి లింకైన అన్‌సెటిల్ భూముల జాబితా



- సెంటు భూమి లేని కూలీ 300 ఎకరాలకు ఆసామి
- 'తల్లికి వందనం'తో బయట పడిన రెవెన్యూ లోపాలు
- పథకం అందక లబోదిబో మంటున్న నిరుపేద కూలీ



చంద్రప్ప

చిలమత్తూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఆయన్ను చూస్తే అందరూ కూలీ అనుకుంటారు. ఆయన కూడా అలాగే అనుకుని ప్రతి రోజూ కూలి పనులకు వెళ్తాడు. కానీ ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆయన 300 ఎకరాలకు ఆసామి. ఇంత పెద్ద భూస్వామికి సంక్షేమ పథకాలు ఎందుకని ప్రభుత్వం ఆపేసింది. దీంతో రెక్కాడితేగాని డొక్కాడని తనకు ఇంత భూమి ఉన్నట్లు కనీసం కల కూడా రాలేదని ఆ కూలీ వాపోతూ తహసీల్దార్‌ను కలిశాడు. అరెరే పొరపాటు జరిగిందే అని ఆ అధికారి సైతం నాలుక్కరుచుకున్నాడు. అధికారులు చేసిన పొరపాటుకు తాను ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నట్లు ఆ కూలి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆ కథా కమామిషు ఇలా..

చిలమత్తూరు మండలంలోని శానగానపల్లికి చెందిన చంద్రప్పకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు విష్ణు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కుమార్తె కేజీబీవీలో పదోతరగతి చదువుతోంది. ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకానికి వారు ఇద్దరు అర్హులు. అయితే ఇద్దరికీ ఆ పథకం వర్తించలేదు. దాంతో అతడు సచివాలయంలో గ్రీవెన్స్ ఫిర్యాదు చేశాడు. చంద్రప్ప ఆధార్ నంబర్‌కి చాగలేరు రెవెన్యూ పొలంలోని సుమారు 300 ఎకరాలకు పైగా అన్‌సెటిల్‌గా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములు లింక్ అయ్యి ఉన్నట్లు సచివాలయ అధికారులు తెలిపారు. దీంతో ఆయన తనకు సెంటు భూమి కూడా లేదని, మూడు వందల ఎకరాలు ఎలా వచ్చాయని నేరుగా తహసీల్దార్ నటరాజ్‌ని కలిసి ప్రశ్నించాడు. రికార్డులను పరిశీలించిన తరువాత తహసీల్దార్ కూడా షాక్ అయ్యాడు. సాంకేతిక కారణాలతో ఇలా జరిగిందని, దానిని సరిచేస్తామని అతడికి హామీ ఇచ్చారు. తనకు లేని భూమిని ఉన్నట్లుగా చూపి తల్లికి వందనం పథకం అందకుండా చేశారని చంద్రప్ప ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై తహసీల్దార్ నటరాజు మాట్లాడుతూ సాంకేతిక సమస్యతో అలా జరిగి ఉంటుందని, అందుకోసం టెక్నీషియన్‌తో మాట్లాడి బాధితుడు చంద్రప్ప ఆధార్‌కు లింక్ చేసిన భూములను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డ్రిప్ త్వరగా మంజూరు చేయాలి

- ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి

అనంతపురం అర్బన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అర్హులైన రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల మంజూరుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం పీడీ కార్యాలయంలోని తన చాంబర్‌లో డ్రిప్ కంపెనీల డీసీఓలు, ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. గత ఆర్థిక సంవత్సరంలో పెండింగ్‌లోని డ్రిప్ పరికరాల సరఫరా, తుది పరిశీలన ప్రక్రియను ఈనెల 20వతేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 18వేల హెక్టార్లల్లో డ్రిప్, స్ప్రింకర్ల పరికరాల మంజూరు లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. పరికరాలు అవసరమైన అర్హులైన రైతులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించడంతోపాటు కొత్త మార్గదర్శకాల మేరకు నాన్‌సబ్సిడీ మొత్తాన్ని చెల్లించేలా ప్రత్యేక చొరవ చూపాలని వివరించారు.

15న హంద్రీనీవాకు నీటి విడుదల

- కొలిక్కివచ్చిన వెడల్పు పనులు
- సీజన్ తరువాత లైనింగ్ పనులు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవాకు ఈనెల 15న మల్యాల పంప్‌హౌస్ వద్ద శ్రీశైలం డ్యాం నుంచి కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు జిల్లా జలవనరుల శాఖ ప్రాజెక్టుల సీఈ నాగరాజ తెలిపారు. మల్యాల వద్ద 12 పంపుహౌస్‌లకు 3,850 క్యూసెక్కుల సామర్థ్యం ఉంది. 15వ తేదీన రెండు పంపుహౌస్‌ల నుంచి 600 క్యూసెక్కుల నీటిని వదలనున్నారు. రెండు మూడు రోజుల తరువాత మిగిలిన పంపుహౌస్‌ల నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని వదిలేలా ప్రణాళికలు చేసుకున్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు జిల్లాలో కొలిక్కి వచ్చాయని, 15లోపు పూర్తి చేయనున్నట్లు సీఈ తెలిపారు. 15న మల్యాల వద్ద నీటిని విడుదల చేస్తే..18న జిల్లా సరిహద్దు రాగులపాడుకు చేరుకుంటాయని వివరించారు. మిగిలిన లైనింగ్ పనులు సీజన్ తరువాతే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది 50టీఎంసీల వరకు హంద్రీనీవాకుకేటాయించినట్లు ఇంజనీర్లు చెబుతున్నారు.

అవసరం మేరకే ఎరువులు వాడాలి

- జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

అనంతపురం అర్బన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే పంటల వారిగా తగిన మోతాదులో ఎరువులు వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎరువులు సరఫరా, కొనుగోలు విషయంలో ఎవరికైనా సందేహాలుంటే స్థానిక ఏఓ, ఏడీఏలను సంప్రదించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి జిల్లాలో వివిధ రకాల ఎరువులు 49,828 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో యూరియా 14,035 మెట్రిక్ టన్నులు, డీఏపీ 4,344, ఎంఓపీ 4,864, ఎన్‌పీకే కాంప్లెక్స్ ఎరువులు 23,732 మెట్రిక్ టన్నులు, సూపర్ పాస్ఫేట్ 2,682 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పంటలకు అధిక ఎరువులు వాడటం ద్వారా భూసారం దెబ్బతిని, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పంటల వారిగా సిఫారు మేరకు రైతులు తగిన ఎరువులు వేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఎరువుల డీలర్ వద్ద ఈ పోస్ ఆధారంగా ఆధార్ బయోమెట్రిక్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా డీలర్ నుంచి రసీదు పొందాలన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, నల్లబజారుకు తరలించినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే సంబంధిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఫాంపాండ్స్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- డ్వామా పీడీ సలీమ్ బాషా



టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న డ్వామా పీడీ సలీమ్ బాషా

అనంతపురం అర్బన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఫాంపాండ్స్‌ను లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపాలని డ్వామా పీడీ సలీమ్ బాషా ఆదేశించారు. బుధవారం డ్వామా కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏపీడీ సుధాకర్‌రెడ్డితో కలిసి క్లస్టర్ ఏపీడీలు, మండల ఏపీఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది జిల్లాకు 9వేల ఫాంపాండ్స్ లక్ష్యం ఇవ్వగా ఇప్పటి దాకా 3,683 పూర్తి చేశారని, ఈ నెలాఖరులోగా నిర్దేశించిన మేరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్ మీట్‌లో 4వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులతో అమ్మ పేరుతో మొక్కలు నాటించేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఇళ్ల వద్ద కంపోస్ట్ పిట్స్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఇంటి వద్ద కంపోస్ట్ పిట్స్‌ను ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతి మహోన్నతమైనది

- రాజస్థాన్ గవర్నర్ హరిబాహు కిషన్‌రావు



సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్న రాజస్తాన్ గవర్నర్

పుట్టపర్తి, జూలై 9(అంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని రాజస్థాన్ గవర్నర్ హరిబాహు కిషన్‌రావు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని ప్రశాంతినిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో శ్రీసత్యసాయి మానవతా విలువలపై బుధవారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజస్థాన్ గవర్నర్ జ్యోతి వెలిగించి, సదస్సును ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగిస్తూ.. సనాతన ధర్మం శాశ్వతమైందన్నారు. సనాతన ధర్మాన్ని హృదయంలో ప్రతిష్ఠించుకుని, సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఆత్మతత్వంలోనే పరమాత్మం ఉందనీ, మానవసేవే ఈశ్వర సేవ అని అన్నారు. సత్యసాయిబాబా ఈ భావనతోనే సేవా కార్యక్రమాలు కొనసాగించారన్నారు. సత్యసాయి ప్రేమతత్వం, ఆధ్యాత్మిక బోధనలు కోట్లాది మంది ప్రజలకు జీవిత పరమావధిగా మారాయన్నారు. సత్యసాయి.. పేదలకు అందిస్తున్న విద్య, వైద్యం, తాగునీటి సేవలు అనన్యమైనవని కొనియాడారు. సత్యసాయి చూపిన విలువలతో కూడిన విద్యనభ్యసించి సమాజహితం కోసం జీవన గమనాన్ని సాగించాలంటూ పేర్కొన్నారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుమునుపు రాజస్థాన్ గవర్నర్‌కు, రాజ్యసభ సభ్యుడు భగవత్ ఖరద్‌కు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ స్వాగతం పలికి, సన్మానించారు. రామకృష్ణ మిషన్ వీసీ స్వామి సర్వోత్తానంద, సేవాదళ్‌జాతీయ అధ్యక్షుడు నిమీష్‌పాండే సత్యసాయి మానవతా విలువలపై ప్రసంగించారు. సత్యసాయి విద్యార్థులు బ్యాండ్ మేళం, మంగళవాయిద్యాలతో భక్తులను అలరింపజేశారు. వేడుకల్లో సత్యసాయి సెంట్రల్‌ట్రస్టు సభ్యులు చక్రవర్తి, నాగానంద, యూనివర్సిటీ వీసీ రాఘవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

జాయింట్ కష్టాలు..!

అనంతపురం కలెక్టరేట్, జూలై 9(ఆంధ్రజ్యోతి): రైతుల భూసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రస్తుతం చేపడుతున్న రీ సర్వేలో ఆ సమస్య తీవ్రత మరింత పెరుగుతోందే తప్ప.. పరిష్కారం కావడం లేదు. వైసీపీ హయాంలోనూ రీసర్వే చేశారు. మండలంలో నాలుగైదు గ్రామాల కంటే ఎక్కువ పూర్తి చేయలేకపోయారు. భూసమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోక అలాగే ఉండిపోయాయి. ఇప్పుడూ అదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానంగా పక్క పక్కనే ఉన్న రైతుల పొలాల హద్దులు, మిగులు భూములు, చుక్కల భూముల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారు. చాలాభూముల విషయాల్లో జాయింట్ ఎల్‌పీఎంలు వేసి చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో వాటిని పరిష్కరించుకోలేక రైతులు గగ్గోలు పెడుతున్నారు. కొన్ని చోట్ల సబ్ డివిజన్‌కు, ఆన్‌లైన్‌లో ఎక్కించడానికి కొందరు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు ముడుపులు పుచ్చుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. కాగా నెలలు దాటుతున్నా ఇప్పటికీ అధిక శాతం మండలాల్లో ఒక గ్రామంలో కూడా రీసర్వే పూర్తికాని దుస్థితి నెలకొంది. దీంతో భూముల సమస్యల పరిష్కారానికి ఎంతకాలం వేచి చూడాల్సి వస్తుందోననే ఆందోళన రైతుల్లో నెలకొంది.

ఇవీ సమస్యలు...

భూముల విషయంలో రైతులు పరిష్కారం కాక కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. రీసర్వే చూస్తే మాత్రం ఒక్క ఊరిలో కూడా పూర్తిగా సమస్యలు పరిష్కారం కావడం లేదు. జిల్లాలోని విడపనకల్లు మండలం ఉండబండలో రీసర్వే చేస్తున్నారు. ఈ గ్రామ పరిధిలో మొత్తం 350సర్వేనంబర్లున్నాయి. అందులో 175 సర్వే నంబర్లలో భూసమస్యలు, వివాదాలున్నాయి. 70 సమస్యలు అన్నదమ్ముల మధ్య వివాదం, పొలం హద్దు విషయాల్లో ఉన్నాయి. 20 సమస్యల్లో భూముల్లో తేడా ఉంటోంది. ఆన్‌లైన్‌లో రైతు పేరిట రెండెకరాలు ఉంటే, సాగులో 1.70 ఎకరాలు ఉంటోంది. మరో పది సమస్యల్లో సాగులో ఒకరుంటే ఆన్‌లైన్‌లో మరొకరి పేరుంది.

జాయింట్ ఎల్‌పీఎం ముసుగులో వసూళ్లు...

రైతుల భూముల హద్దుల విషయంలో తేల్చకుండా వాటిని జాయింట్ ల్యాండ్ పార్శిల్ మ్యాప్(ఎల్‌పీఎం)లో పెట్టేస్తున్నారు. అలా చేయడంతో సంబంధిత రైతులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో స్ప్లిట్ ద్వారా మార్చమని అడిగితే ఆప్షన్ లేదని, ఆన్‌లైన్ సహకరించడంలేదని చెబుతున్నారట. జాయింట్ ఎల్‌పీఎం చేశాక తొలుత సంబంధిత రైతులకు నోటీసులిస్తారు. అనంతరం ఆన్‌లైన్‌లో సబ్ డివిజన్ చేసి జాయింట్ ఎల్‌పీఎం నుంచి వేరు చేస్తారు. ఈ వ్యవహారం చేయడానికి ధరలులేని భూముల్లో రూ.5వేల నుంచి రూ.20వేల వరకు, ధరలున్న ప్రాంతాల్లో రూ.50వేలకుపైగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. మిగులు భూములతో పాటు సాగులో ఒకలా, పుస్తకంలో మరోలా ఉంటుంది. అలా భూమిలో తేడా ఉన్నపుడు సాగులో ఎవరుంటే వారికి చేయాలనే నిబంధన ఉంది. వాటికి కూడా జాయింట్ ఎల్‌పీఎం పేరిట చేస్తున్నారట. దీంతో అలా డబ్బులు ఇచ్చుకోలేని వారు తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణ చేస్తున్నారు.

ఫీల్డ్‌కు వెళ్లరు.. రెవెన్యూలో జోక్యం...

ప్రస్తుతం రీ సర్వేలో డిప్యూటీ తహసీల్దార్‌గా చలామణి అవుతున్న వారందరూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్‌ఐ) స్థాయి ఉద్యోగులే. వైసీపీ హయాంలో 2022 డిసెంబరులో రీసర్వే పేరుతో ఆర్‌ఐలను అడ్‌హక్ హోదాతో డీటీలుగా చేశారు. మరోసారి 2024లో ఎక్స్‌టెన్షన్ చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలోనే రీ సర్వే కొనసాగుతోంది. శ్రీసత్యసాయి జిల్లాలో రామగిరి మండలంలో తహసీల్దార్ లేకపోవడంతో రీసర్వే డీటీకి తహసీల్దార్‌గా ఇచ్చారంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో అర్థమవుతుంది. వారిలో చాలామంది క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించడం లేదనే ఆరోపణలున్నాయి. విలేజ్ సర్వేయర్లతో సర్వే పనులు చేయించి, కేవలం రికార్డులు తిరగేసి వ్యవహారం నడుపుతున్నారన్న విమర్శలున్నాయి. వీరిలో కొందరు రెవెన్యూ పనుల్లో జోక్యం చేసుకుంటున్నారట. చుక్కల భూములు, 22ఏ, వెబ్‌ల్యాండ్ కరెక్షన్, ఆర్‌ఓఆర్ అప్పీళ్లు, ల్యాండ్ కన్వర్షన్, వివాదాలున్న భూముల విషయంలో తలదూర్చి పైసలు వసూలు చేస్తున్నారని సమాచారం.

వసూళ్లలో ముదుర్లు

కొందరు డీటీలు, సర్వేయర్లు రీసర్వే ముసుగులో బాగా ముదిరిపోయారట. గుంతకల్లు నియోజకవర్గంలోని ఓ మండలంలో 9నెలలుగా రీసర్వే డీటీగా చేసి తాజాగా మరో మండలానికెళ్లిన అధికారి రూ.కోట్లకు పడగలెత్తారట. ఈ మధ్యనే ఓ కారు కొనుగోలు చేశారట. ఆ మండలంలోని ఓ రైతుకు చెందిన 35 సెంట్ల మిగులు భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించుకోవడానికి రూ.5లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. 'నాకేమైనా భూమి అమ్ముతున్నారా..? అంత డబ్బు ఇవ్వలేను.. మీరే తీసేసుకోండి' అంటూ ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడట. ఓ రీసర్వే డీటీ కలెక్టరేట్‌లో పోస్టు ఇప్పించుకున్నారు. అక్కడ ఆర్‌ఐ, సీనియర్ అసిస్టెంట్ల బదిలీల్లో చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు పౌరసరఫరాల శాఖకు బదిలీ చేశారు. విలేజ్ సర్వేయర్లు సైతం సబ్ డివిజన్ వ్యవహారంలో బాగానే ముడుపులు పుచ్చుకుంటున్నారని తెలిసింది. ఆన్‌లైన్‌లో ఎక్కించే విషయంలోనూ, రెవెన్యూ సంబంధిత వ్యవహారాల్లో పైసలు లేనిదే పనిచేయరనే స్థాయికి వచ్చారు. రీ సర్వే జరిగిన భూముల్లో కొన్ని పట్టా ల్యాండ్‌లుగా ఉన్న వాటిని డీ పట్టా అని పెడుతున్నారనే విమర్శలున్నాయి. వీటిని వెబ్‌ల్యాండ్ కరెక్షన్ చేయాలంటూ మరో రూ.60 వేలు రైతులు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మళ్లీ ఇక్కడ రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి డబ్బు సమర్పించుకోవాల్సిందే.

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంప్...

గురు పూర్ణిమ



గురుపూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమను హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమిన ఆచరిస్తారు. వ్యాస మహాముని పుట్టినరోజు కాబట్టి అంత ప్రాధాన్యత ఉంది. హిందూ దర్మంలో భగవంతుడికి భక్తుడికి మధ్య గురువు సంధానకర్తగా భావిస్తారు. మానవజాతికి మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించారు. అందుకే మానవాళి అంతటికీ గురువుగా భావిస్తున్నారు. వేదవ్యాసుడి పూర్వనామం కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతి అంతా నాలుగు వేదాల్లో సంకలనం చేసిన తర్వాత ఆయన వేదవ్యాసుడిగా పిలవబడుతున్నారు.

పీసపాటి నరసింహమూర్తి (జయంతి)



నాటకరంగ ఘనాపాఠిగా పేరొందిన పీసపాటి నరసింహ మూర్తి 1920 జూలై 10న విజయనగరం జిల్లా బలిజపేట మండలం వంతరాం గ్రామంలో జన్మించారు. నాటకరంగంలో 'శ్రీ కృష్ణుడు' పాత్రధారిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్నారు. పద్యగానంలో తనదైన ఒరవడిని సృష్టించారు. ప్రారంభంలో ఆకాశవాణిలో పనిచేశారు. 'రంగూన్ రౌడీ'లో కృష్ణమూర్తి పాత్రద్వారా నాటక రంగంలోకి అడుగుపెట్టారు. రెండుసార్లు సంగీత నాటక అకాడమీలో సభ్యత్వం ఇచ్చి గౌరవించింది. ఏడు దశాబ్దాలపాటు వేలాది ప్రదర్శనలు ఇచ్చి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. విశిష్ఠ పురస్కారం, 'కళాప్రపూర్ణ' గౌరవాన్ని అందుకున్నారు. 2007 సెప్టెంబరు 28న కన్నుమూశారు.

కేతు విశ్వనాథరెడ్డి (జయంతి)



కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి 1939 జూలై 10న వైఎస్ఆర్ జిల్లా కమలాపురం తాలూకా రంగశాయిపురం గ్రామంలో జన్మించారు. సాహితీవేత్త, విద్యా వేత్తగా పేరొందారు. సీమ బడుగు బతుకులకు, వెతలకు ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రత్యేకపీట వేసిన ప్రతిభాశాలి. ప్రత్యేకించి కడప జిల్లా ఊళ్ల పేర్ల పూర్వాపరాలపై నిశిత అధ్యయనంతో పీహెచ్‌డీ అందుకున్నారు. పాఠ్యపుస్తకాల రూపకల్పనలో ఎస్‌సీఈఆర్‌టీ సంపాదకులు. కథా సంపుటాలు వెలువరించారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డైరెక్టర్‌గా రిటైరయ్యాక 'ఈ భూమి' పత్రిక సంపాదకులుగా వ్యవహరించారు. ఆయన రచనలు పలు భాషలలోకి అనువాదమయ్యాయి. తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, భారతీయ భాషా పరిషత్ అవార్డు తదితర అవార్డులు పురస్కారాలు అందుకున్నారు. 2023 మే 22న కన్నుమూశారు.

అలైస్ మన్రో (జయంతి)



కెనడా దేశానికి చెందిన చిన్న కథల రచయిత్రి అలైస్ అన్ మన్రో 1931 జూలై 10న జన్మించారు. 2013లో సాహిత్యానికి 'నోబెల్ పురస్కారం' అందుకున్నారు. ఫిక్షన్ కథలలో గొప్ప రచయిత్రిగా రాణించారు. మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్, కెనడా ప్రభుత్వంచే మూడుసార్లు 'గవర్నర్ జనరల్స్ అవార్డు' అందుకున్నారు. రైటర్స్ ట్రస్ట్ ఆఫ్ కెనడాచే 1996లో మరియన్ ఏంజెల్ అవార్డు, ఇతర పురస్కారాలు అందుకున్నారు. 2024 మే 13న కన్నుమూశారు.

సునీల్ గవాస్కర్ (పుట్టినరోజు)



'పద్మభూషణ్' గ్రహీత సునీల్ మనోహర్ గవాస్కర్ 1949 జూలై 10న బాంబేలో జన్మించారు. టెస్ట్ క్రికెట్‌లో 'ఉత్తమ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్'గా రాణించారు. 'షెరిఫ్ ఆఫ్ ముంబై'గా గుర్తింపు పొందారు. పలు వరల్డ్ రికార్డ్స్ సృష్టించారు. టెస్ట్‌మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లో సెంచరీలను రెండుసార్లు సాధించారు. 10వేలకు పైగా పరుగులు నమోదు చేశారు. 34 టెస్ట్ సెంచరీలుచేసిన ఘనత రెండు దశాబ్దాలపాటు కొనసాగగా దీన్ని సచిన్ టెండూల్కర్ 2005లో అధిగమించారు. క్రికెట్ కామెంటేటర్‌గాను రాణించారు. 'పద్మశ్రీ', కల్నల్ సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేంలోనూ చోటు దక్కించుకున్నారు. ఆటోబయోగ్రఫీతోపాటు క్రికెట్‌పైన నాలుగు పుస్తకాలు రాశారు.

రాజ్‌నాథ్‌సింగ్ (పుట్టినరోజు)



కేంద్ర రక్షణశాఖ మంత్రిగా కొనసాగుతున్న రాజ్‌నాథ్‌సింగ్ 1951 జూలై 10న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం చౌందేలీ జిల్లా భాభౌరి అనే గ్రామంలో జన్మించారు. బీజేపీలో ప్రముఖ నేతలలో ఒకరు. ఆర్ఎస్ఎస్‌లో స్వయంసేవక్‌గా కెరీర్‌ను ప్రారంభించి ఉన్నత పదవులు అందుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ప్రధాని వాజ్‌పేయ్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా వ్యవహరించారు. ప్రధాని నరేంద్రమోదీ కేబినెట్‌లో తొలుత హోం మంత్రిగా వ్యవహరించారు.

కోట శ్రీనివాసరావు (పుట్టినరోజు)



'పద్మశ్రీ' గ్రహీత కోట శ్రీనివాస రావు 1943 జూలై 10న విజయవాడలో జన్మించారు. తెలుగు నాటక రంగంలో రాణించి వెండితెరపై సత్తా చాటుకున్నారు. తెలుగు సహా తమిళ, కన్నడ, హిందీ, మళయాళం భాషలలో 750కుపైగా సినిమాలలో నటించారు. ఉత్తమ కేరక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గాను 9నంది అవార్డులు, స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకున్నారు. 'విజయవాడ తూర్పు' నుంచి ఎమ్మెల్యేగా వ్యవహరించారు. అల్లురామలింగయ్య పురస్కారం పొందారు. 'కృష్ణం వందే జగద్గురుం'లో బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్‌గా సైమా అవార్డు పొందారు.

గ్రంథాలయం తనిఖీ

రొద్దం, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా అధికారి రమా తనిఖీ చేశారు. బుధవారం ఆమె గ్రంథాలయ రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.

డిమాండ్ల సాధనకు కార్మిక సంఘాల నిరసన



బాగేపల్లిలో నిరసన ర్యాలీ



ముళబాగిలులో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

పలు తాలూకాల్లో నిరసన ర్యాలీలు

ముళబాగిలు, జూలై 9(ఆంధ్రజ్యోతి): వివిధ డిమాండ్ల సాధనకై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన చేపట్టాయి. పట్టణంలోని పోస్టల్ కార్యాలయం వద్ద కార్మికసంఘాల సభ్యులు చేరుకున్నారు. సీపీఎం ప్రముఖుడు పుణ్యహళ్ళి శంకర్ మాట్లాడుతూ 8 గంటల పని, పర్మనెంట్, పనికి తగ్గ వేతనం, సురక్ష, సంఘాల హక్కులు ఇతర హక్కులను కాపాడాలన్నారు. కేంద్రప్రభుత్వం మాత్రం కార్పొరేట్ సంస్థలకు మద్దతుగా కార్మికులను బానిసలుగా చూస్తోందన్నారు. కార్మికవ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. జాతీయస్థాయిలో కనీసం 26వేలు, రాష్ట్రస్థాయిలో రూ.35వేలు కనీసవేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అర్జీ సమర్పించిన 45 రోజుల్లోగా కార్మికసంఘాల నమోదు, గుర్తింపు ఇవ్వాలన్నారు. కేంద్రప్రభుత్వం ఆమోదించిన విద్యుత్ సవరణ 2022 చట్టాలను ఉపసంహరించాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ, స్మార్ట్ మీటర్ అమరికను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బహుజనసంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సంగసంద్ర విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉద్యోగసృష్టి కల్పించాలన్నారు. గ్రామీణ ఉద్యోగ ఉపాధి హామీ పథకం కింద 100రోజులపని, రోజుకు రూ.600 కూలి నిర్ణయించాలన్నారు. నిరసనలో ఎస్ఎఫ్ఐకు చెందిన శశికుమార్, సురేశ్‌లు మాట్లాడుతూ అందరికీ ఉచిత, ఆరోగ్య హక్కులు, నీరు, వసతి లభించాలన్నారు. నిరసనలో సంగసంద్ర రామచంద్ర, రెడ్డెప్ప, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాగేపల్లి తాలూకాలో...

బాగేపల్లి: కార్మిక, రైతుసంఘాల సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుతో కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా బుధవారం భారీ నిరసన చేపట్టారు. తాలూకా వ్యవసాయ కూలి కార్మికులు, విద్యార్థులు, మహిళలు, అక్షరదాసోహకు చెందినవారు పట్టణంలోని బస్టాండ్ వద్ద చేరి నిరసనలో పాల్గొన్నారు. నాలుగు కార్మిక కోడ్‌ల అమలు ఆపాలన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించాలని, సమాన పనికి సమాన వేతనం, గరిష్ఠంగా రూ.35వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టాన్ని వాపసు చేయాలన్నారు. పట్టణంలోని డాక్టర్ హెచ్ఎన్ సర్కిల్ నుంచి డీవీజీ మెయిన్‌రోడ్డు మీదుగా బస్టాండ్‌కు చేరుకుంది. బస్టాండ్ వంద్ద అన్నిసంఘాల ప్రముఖులు, కార్యకర్తలు మానవహారంగా నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రాంత కృషికూలికారర సంఘం ఉపాధ్యక్షుడు మునివెంకటప్ప మాట్లాడుతూ కంట్రాక్టు పద్ధతిన 12 గంటలు పనిచేయించాలని భావించడం ద్వారా కార్మికుల హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయన్నారు. సీఐటీయూ తాలూకా కార్యదర్శి జి ముస్తఫా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ ఉద్యోగులు పాల్గొన్నారు. రైతుసంఘం, హసిరుసేన జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, గోవిందరెడ్డి, చన్నరాయప్ప, డీటీ మునిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రేరణ కలిగించేలా విద్యార్థులు ఎదగాలి

పద్మశ్రీ గ్రహీత డాక్టర్ విజయలక్ష్మి దేశ్‌మానె



డాక్టర్ విజయలక్ష్మి మానెకు సన్మానం

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): సమాజంలో పదిమందికి ప్రేరణ కలిగించే ఆలోచనతో విద్యార్థులు ఎదగాలని పద్మశ్రీ గ్రహీత డాక్టర్ విజయలక్ష్మి దేశ్‌మానె పిలుపునిచ్చారు. బసవనగుడి నేషనల్ కళాశాలలో డిగ్రీ తరగతులను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. కేరళ రాష్ట్రం కొట్టాయంకు చెందిన ఐఐటీ సంస్థతో నేషనల్ కళాశాల కీలకమైన ఒప్పందాన్ని చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యులుగా పాల్గొన్న విజయలక్ష్మి దేశ్‌మానె మాట్లాడుతూ పదో తరగతి దాకా సాధారణ చదువు అయినా ఆ తర్వాత మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకునేది ప్రతి తరగతిలోనూ మార్పు వస్తుంటుందన్నారు. అందుకే కఠిన శ్రమతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలన్నారు. బెంగళూరు యూనివర్సిటీ మాజీ వీసీ కేఆర్ వేణుగోపాల్ మాట్లాడుతూ నరసింహయ్య సాధనలు వెలకట్టలేనివన్నారు. లక్షలాదిమందికి ఉన్నతవిద్య ఆయనతోనే సాధ్యమైందన్నారు. విద్యార్థులు చదువు విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. కొట్టాయం ఐఐటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ధృడమైన నిశ్చయంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. నేషనల్ కళాశాలతో ఒప్పందం సంతోషమన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు సుబ్రమణ్య, కార్మికశాఖ మాజీ డైరెక్టర్ సంజయ్ కృష్ణమూర్తి, గౌరవ ఉపాధ్యక్షుడు వైజీ మధుసూధన్, కార్యదర్శి వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కైవార సంగీతోత్సవంలో భక్తి సమర్పణ



నాట్యం చేస్తున్న ఐశ్వర్య, నయన

చింతామణి, జూలై 9(ఆంధ్రజ్యోతి): తాలూకాలోని కైవార క్షేత్రంలో యోగి నారేయణమఠంలో మూడు రోజుల సంగీతోత్సవంలో భాగంగా రెండో రోజు బుధవారం వివిధ కళాబృందాలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. గురుపూజా సంగీతోత్సవంలో భక్తులు సంగీతాన్ని ఆస్వాదించారు. ఆలయంలో విశేషపూజలు కొనసాగాయి. ఉదయం నుంచి నాదస్వర వాదన, తబలాలతో సంగీతోత్సవం ప్రారంభమైంది. మంజునాథ్, డాక్టర్ ఎంవీ శ్రీనివాసమూర్తి, శ్రీవల్లి శ్రీధర్, డాక్టర్ శుభ మంగళ రఘునందన్, సప్తస్వర కళాకేంద్ర, విష్ణు వెంకటేశ్, మానస-అంకితా, ఎం వేణుమాధవ్, సుకృతి విజయ్ తదితర కళాకారులు పాల్గొన్నారు. ఐశ్వర్య-నయనాల భరతనాట్యం ప్రత్యేకంగా అలరించింది. సాయంత్ర కార్యక్రమంలో బ్రహ్మచారి, ప్రియాబ్రహ్మల ఫిడేలు వాదన, డాక్టర్ శ్రీకాంతం నాగేంద్రశాస్త్రి, కేరళకు చెందిన నందినిల గానం, కోలారుకు చెందిన బీఆర్ రాజప్ప బృందంచే గానం, మైసూరు నాగరాజ్, మంజునాథ్ బృందం ఫిడేలు సోలో వాదన, నూపుర ఫైన్‌ఆర్ట్స్ రూపరాజేశ్ నృత్యరూపకం అలరించింది. జానపద కళాకారులు, కోలాటం, భజన, హరికథ, బుర్రకథ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. వేలాదిమంది భక్తులకు అన్నదాసోహం నిర్వహించారు.



నాదస్వరం వాయిస్తున్న శివశంకర్ బృందం



బెంగళూరు బ్రదర్స్ గానం

హాస్టల్‌పై దాడి.. 25 మంది మేఘాలయ బాలికల రక్షణ

బాగేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): బాగేపల్లి తాలూకా పెనుమలె గ్రామంలో ఎయిమ్ ఫర్ సేవ సంస్థలో ఉండే 25మంది మేఘాలయకు చెందిన బాలికలను అధికారులు రక్షించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను రెసిడెన్షియల్ స్కూల్ లేదా హాస్టల్‌లో చేర్చుకునేముందు విద్యాశాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. అయితే ఎటువంటి అనుమతులు పొందకుండా మేఘాలయకు చెందిన 25మంది బాలికలను చేర్చుకోవడంపై జిల్లా బాలల సంక్షేమసమితి, బాలల రక్షణా విభాగం తాలూకాస్థాయి అధికారులు మంగళవారం సంస్థను పరిశీలించారు. మేఘాలయకు చెందిన 25మంది ఆదివాసీ, అనాధ, సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉచితంగా వసతి, భోజనం కల్పిస్తున్నారు. పట్టణంలోని వీఎంశ్రీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్చారు. అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ప్రైవేట్ హాస్టల్‌లో ఉంచేందుకు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడాన్ని జిల్లాల బాలల సంరక్షణాధికారి కేఎన్ మంజునాథ్ అభ్యంతరం తెలిపారు. 25మంది బాలికలను చిక్క బళ్ళాపురలోని బాలమందిరానికి తరలించారు. తాలూకా బాలల సంక్షేమ సమితి సభ్యుడు ఏజీ సుధాకర్, బీ నౌతాజ్, రామేగౌడ, సభ్యులు త్రిభువనేశ్వరి, లక్ష్మి, నందిని, సబ్‌ఇన్‌స్పెక్టర్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా ఈ అంశం కలవరం కలిగించింది.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

అగళి, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు యాజమాన్య పద్ధతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ ఏఓ నాగరాజు సూచించారు. నరసాంబుది, రామనపల్లి, కసాపురం, జీజీ హళ్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో వివిధ రకాల పథకాలు, పంటల బీమా, విత్తనశుద్ధి, కౌలు కార్డులపై అవగాహన కల్పించారు.

●సోమందేపల్లి: ఖరీఫ్ సాగులో రైతులు మెలకువలు పాటించాలని ఏఓ విజయభారతి సూచించారు. బుధవారం మండలంలోని మండ్లి, బ్రహ్మసముద్రం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ పంట నమోదు, మట్టినమూనాల ఆధారంగా ఎరువులు వాడటం, సూక్ష్మ పోషకాలు అందించడంపై అవగాహన కల్పించారు. ఏఈఓ లేఖ్య, ఈఓ సుబ్రహ్మణ్యం, వీఐఏ అరుణ, ఎంపీఈఓ మహేష్, ఆంజనేయులు, మద్దన్న, శ్రీరాములు, ఆదిశేషప్ప, నంజప్ప పాల్గొన్నారు.

చదువు, క్రమశిక్షణ అలవరచుకోవాలి



విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

ముళబాగిలు, జూలై9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో పాఠాలు నేర్చుకోవడంతో క్రమశిక్షణ, సంస్కారం అలవరుచుకోవడం ద్వారా సమాజంలో మంచి ప్రజలుగా గుర్తింపు పొందారని మారుతి విద్యాసంస్థ డైరెక్టర్ వినుతా జయరాజ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని అగ్రహారలో ఎయిడెడ్ మారుతి విద్యాసంస్థలో పాదరాజమఠం, రంగవిఠల చారిటబల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాం, రిటైర్డు టీచర్ శైలజ జయసింహ ప్రాయోజకత్వంలో తట్ట, గ్లాసు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినుతా జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి అలవాట్లతో చక్కగా చదవాలని, ఉత్తమ మార్కులు సాధించి ప్రయోజకులు కాగలరన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధానమన్నారు. వ్యాయామం యోగా వంటివి అలవరుచుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యంపట్ల దృష్టి సారించాలన్నారు. రిటైర్డు టీచర్ శైలజ జయసింహ మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థుల ప్రగతికి ఏటా తనవంతు సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్‌లు కాంతాబాయి, నాగేంద్ర, రాజు, మంజునాథ్, కల్పనా తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పంట రుణాలు అందించండి

ఎస్ఎల్‌బీసీలో ప్రభుత్వ అదనపు ముఖ్యకార్యదర్శి సూచన



సమావేశంలో పాల్గొన్న ఉమామహదేవన్ తదితరులు

బెంగళూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): సకాలంలో బ్యాంకులు రైతులకు పంట రుణాలు అందించాలని ప్రభుత్వ అదనపు ముఖ్యకార్యదర్శి ఉమా మహదేవన్ సూచించారు. విధానసౌధలో 170వ ఎస్ఎల్‌బీసీ సమావేశం జరిగింది. కెనరాబ్యాంకు ఈడీ భవేంద్రకుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ విశాల్, ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ సోనాలిసేన్ గుప్త, నాబార్డు జీఎం సురేంద్ర బాబు, కెనరాబ్యాంకు శంభులాల్, జీఎం భాస్కర్ చక్రవర్తిలు పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల ముఖ్యులు భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా ఉమామహదేవన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సకాలంలో రుణాలు ఇవ్వాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలలోనూ మూడు నెలల శాచురేషన్ అభియానను జూలై 1న ప్రారంభించామని, సెప్టెంబరు 30వరకు అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. కెనరాబ్యాంకు ఈడీ భవేంద్రకుమార్ మాట్లాడుతూ సెప్టెంబరు ఆఖరులోగా నిర్ణయించబడిన లక్ష్యాలను అమలు చేయాలన్నారు.

శక్తిదేవతల పూజలో మంగళముఖిలు



పెద్దసంఖ్యలో పాల్గొన్న మంగళముఖిలు

చింతామణి, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సొణ్ణశెట్టిహళ్ళి లేఅవుట్‌లోని శివసూర్య కల్యాణమండపంలో బుధవారం ఆషాఢమాసం పురస్కరించుకుని శక్తి దేవతల పూజలో మంగళముఖిలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. చాముండేశ్వరి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం తీర ప్రసాదాలు పంపిణీ చేశారు. చింతామణికి చెందిన సల్మానాయక్, బెంగళూరు యలహంక అరుంధతి జీ హెగ్డే, శోభానాయక్‌లు పాల్గొన్నారు. డప్పు వాదనకు అనుగుణంగా నృత్యాలు చేశారు.

పర్మినెంట్ చేయాలని అంగన్‌వాడీల డిమాండ్



ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన

బాగేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రాట్యుటీ చట్టాల ప్రకారం 2011 తర్వాత రిటైరైనవారికి అంగన్‌వాడీ కార్యకర్తలకు వర్తింపచేయాలని, గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు అంగన్‌వాడీలను పర్మనెంట్ చేయాలని తదితర డిమాండ్లతో బుధవారం నిరసన తెలిపారు. రాష్ట్ర అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. 29 కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని, నూతనంగా జారీ చేసిన 4 చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాలూకా అంగన్‌వాడీ ఉద్యోగులసంఘం (సీఐటీయూ) నేతృత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి తాలూకా స్త్రీశిశుసంక్షేమ కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలసంఘం తాలూకా అధ్యక్షురాలు రత్నమ్మ మాట్లాడుతూ 50ఏళ్లక్రితం నుంచి ఐసీడీఎస్‌కు అనుబంధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారని, సామాజిక న్యాయం కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలన్నారు. అనంతరం స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారి రామచంద్రనకు వినతిపత్రం సమర్పించారు. సంఘం తాలూకా కార్యదర్శి గీతా, కోశాధికారి శిల్ప, పదాధికారులు అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

13న నిఖిల్ పర్యటన

శిడ్లఘట్ట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జేడీఎస్ యువ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఈనెల 13న శిడ్లఘట్టకు విచ్చేయనున్నట్టు ఎమ్మెల్యే బీఎన్ రవికుమార్ తెలిపారు. పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ, జిల్లా పంచాయతీ, తాలూకా పంచాయతీ ఎన్నికలు సహా స్థానిక సంస్థల్లో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. ఇందుకోసం వార్డులవారీ జాగృతి పర్యటన చేపట్టారన్నారు. ఇప్పటికే 26 నియోజకవర్గాలలో నిఖిల్ పర్యటించారన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు దేవేగౌడ సూచన మేరకు శిడ్లఘట్టలో బహిరంగసభ ఉంటుందని, బైక్‌ర్యాలీ ద్వారా కార్యకర్తలు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీఎల్‌డీ బ్యాంకు అధ్యక్షుడు బంకు మునియప్ప, జేడీఎస్ తాలూకా అధ్యక్షుడు టీబీ వెంకటేశ్, ఉజుగూరు రామణ్ణ, పురసభ మాజీ అధ్యక్షుడు సదాశివ , స్థానిక నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

గుర్రప్పనాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేత

బెంగళూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కేపీసీసీ ప్రధాన కార్యదర్శి హోదాలో కొనసాగిన గుర్రప్పనాయుడుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేపీసీసీ పాలనా విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ ముళగుంద్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గుర్రప్పనాయుడుపై కేసు నమోదైన మేరకు నాలుగు నెలలక్రితం సస్పెన్షన్ విధించిన విషయం విదితమే. క్రమశిక్షణా కమిటీ సమగ్ర విచారణ జరిపి సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1624.80	1,600.99
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	51,955	23.079
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	52,678	156
నీటి నిల్వ (టీఎంసీలు)	75.84	22.82

నేడు గురుపూర్ణిమ


అలంకరణలో సాయినాథుడు

బళ్లారిరూరల్, జూలై9 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమి వేడుకలకు షిర్డీసాయినాథుడి ఆలయాలు ముస్తాబయ్యాయి. నగరంలోని ఎంజీ వెనుకభాగంలో ఉన్న విశాల్ నగర్ అనంతపురం రస్తా సమీపంలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం 16వ గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ఎన్ కుమారస్వామి తెలిపారు. ఉదయం ఐదు గంటల నుంచి సాయిబాబాకు హారతి, గణపతి పూజతో పాటు పలు పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

జడ్పీ సీఈఓ ఈశ్వర్ కుమార్ కాందూ బాధ్యతల స్వీకరణ



రాయచూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా ఈశ్వర్ కుమార్ కాందూ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ జడ్పీ సీఈఓగా బాధ్యతలు నిర్వహించిన రాహుల్ తుకారాం పాండ్వే కలబుర్గి జిల్లా విద్యాశాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రభుత్వం ఈశ్వర్ కుమార్ కాందూను నియమిస్తు మంగళవారం ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం ఆయన జడ్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

సార్.. గుంతలు పూడ్చండి


గుంతలతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

కంప్లి, జూలై9(ఆంధ్రజ్యోతి) : పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్, పాత బస్టాండ్ కురుగోడు రోడ్డులో పడిన గుంతల్ని పట్టణంలో కొన్నిచోట్ల గుంతల్ని పూడ్చాలంటూ ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు. గుంతల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయంపైన పురసభ అధ్యక్షుడు బట్టా ప్రసాద్‌ను విచారించారు. పట్టణంలో పడిన గుంతల విషయంపై ఇప్పటికే పురసభ జేఈతో చర్చలు జరిపాము. రెండు మూడు రోజుల్లో పడిన గుంతల్ని పొడుస్తామని తెలిపారు. మొహర్రం పండుగ వర్షం కారణంగా కొద్దివరకు లేట్ అయింది. రెండు, మూడు రోజుల్లో పడిన గొంతును పూడ్చి ప్రయాణికులకు సమస్య తలెత్తకుండా చేస్తామని తెలిపారు.

అన్నదాన కేంద్రం ప్రారంభం

రొద్దం, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్‌జీబీ నగర్ గ్రామంలో నిత్యాన్న సమారాధన స్ఫూర్తి కేంద్రాన్ని టీడీపీ నాయకులు మాధవనాయుడు ప్రారంభించారు. బుధవారం గ్రామంలోని వీరబ్రహ్మ వెంకటార్య అవధూత ఆనంద గురు ఆశ్రమంలో నిత్యాన్నదాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఆశ్రమాన్ని నిర్వహిస్తూ నిరాశ్రయులకు ఆశ్రయమిస్తున్న ఆశ్రమం ఎంతో గొప్పదని కొనియాడారు. నిత్యాన్నదానంతో సేవకు పునరంకితులు కావాలని స్వామీజీ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు టైలర్ ఆంజనేయులు, కేపీ శ్రీనివాసులు, బోయశ్రీనివాసులు, మాజీ డీలర్ శ్రీనివాసులు, హరి పాల్గొనారు.

శిథిలావస్థలో కుడితిని ఆస్పత్రి

● పెచ్చులూడుతున్న భవనాలు ● భయం..భయంగా వైద్యులు, రోగులు


ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద పెచ్చులూడిన దృశ్యం

బళ్లారి గాంధీనగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆసుపత్రిలో వైద్యులు, అధికార సిబ్బంది నిత్యం భయంలో విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. రెండు దశాబ్దాల క్రితం ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఆసుపత్రి వచ్చే రోగులు... బిక్కుబిక్కు మంటూ వైద్యం కోసం వచ్చిన వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో రెండు గదులు, ఆరు వార్డు గదులు ఉన్నా ఆసుపత్రి స్థానిక డాక్టర్ గది, ప్రసూతి గది, రక్త పరీక్షలు చేసే ల్యాబ్‌రూము, ఔషదాలు ఉంచే గది, రోగులకు చికిత్సను అందించే గదులతో మరుగు దొడ్లు ఉన్నాయి. అన్ని గదులు దాదాపుగా అన్ని శిథిలా వస్థకుచేరుకుని పైకప్పు పెచ్చులూడుతున్నా స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఏటా వర్షాకాలంలో గదులు కారడం సర్వసాధారణం... అయితే కట్టడాల పైకప్పులు సీమెంటు కాంక్రీటు పెచ్చులు ఊడి క్రింద పడడంతో ఇనుప చువ్వలు బయటకు తేలి ఆసుపత్రి సిబ్బంది, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి ఆవరణంలో 2021 సంవత్సరంలో కేకేఆర్‌డీబీ రూ.52లక్షలు వెచ్చించి రెండు నూతన గదులు నిర్మించారు. ఆసుపత్రి కొన్ని సేవలను ఈ రెండు గదుల్లోకి మార్చడంతో అధికారులు కొంతమేర ఊపిరి పీల్చుకుంటున్నారు.

కలగానే సముదాయ ఆరోగ్య కేంద్రం!

కుడితిని పట్టణంలో చుట్టుప్రక్కల గ్రామాల జన సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుతం ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి నూతన ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని గత కొన్నేళ్ళుగా స్థానిక వివిధసంఘాల ప్రముఖులు, పట్టణంలోని సార్వజనికులు స్థానిక ఎమ్మెల్యే ఎంపీకి, జిల్లాధికారికి ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకుండా పోయింది. అటు అధికారుల్లోనూ స్పందన లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి శిథిలమైన ఆరోగ్య కేంద్రం స్థానంలో నూతన ఆరోగ్య కేంద్రం నిర్మించి ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కుడితిని ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


గెలుపొందిన పుట్‌బాల్ జట్టుతో ఏడీ గ్రేసీ

దక్షిణ భారత ఇన్విటేషనల్ ఫుట్‌బాల్ పోటీల విజేత బళ్లారి జట్టు

బళ్లారి సిటీ,జూలై 9(ఆంధ్రజ్యోతి): తుమకూరులో జరిగిన సౌత్ ఇండియా ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో బళ్లారి ఫుట్‌బాల్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా యువజన సాధికారత , క్రీడా శాఖ క్రీడా హాస్టల్‌లో ఫుట్‌బాల్ కోచ్ మహమ్మద్ మసూద్ మార్గదర్శకత్వంలో జట్టు ఫుట్‌బాల్ ఆటగాళ్ళు శిక్షణ పొందుతున్నారు. జిల్లా యంత్రాంగం వారిని అభినందించిందని యువజన సాధికారత క్రీడా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గ్రేసీ మీడియాతో తెలిపారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్రజ్వల్‌కు మూడోస్థానం

నగరంలోని బాలభారతి పాఠశాల విద్యార్థి ప్రజ్వల్ ఇటీవల మైసూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ బ్యాక్‌స్ట్రోక్‌లో 3వ స్థానం సాధించారు. యువజన సాధికార క్రీడా శాఖ స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణ పొందుతున్నార కోచ్ ఎర్రిస్వామి చెప్పారు. జిల్లాపాలక యంత్రాంగం అభినందించిందని యువ సబలీకరణ క్రీడా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గ్రేసీ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


బోల్తా పడిన ట్యాంకర్

బళ్లారిరూరల్, జూలై9(ఆంధ్రజ్యోతి) : తాలుకాలోని వెంచర్ బైపాస్ వద్ద మించేరి బైపాస్ వద్ద బుధవారం సాయంత్రం వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్, టాటా ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో అనంతపురం జిల్లా ఓబుళాపురం గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి (54) మృత్యువాత పడింది. టాటా ఏస్ ఖాళీ టైర్లు లోడుతో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ టాటా ఏసీ ప్రమాదవశాత్తు కిందపడి మహిళ అక్కడికక్కడే మృతి చెందింది, దీనిపై బళ్లారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నీటిని మరిగించి తాగాలి: డీహెచ్ఓ


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీహెచ్ఓ రమేశ్‌బాబు

బళ్లారి సిటీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): వాంతులు, విరేచనాలను నివారించడానికి ప్రజలు వేడి ఆహారం తినాలని, మరి గించి ఫిల్టర్ చేసిన నీటిని తాగాలని డీహెచ్ఓ రమేశ్‌బాబు సూచించారు. బుధవారం నగర వార్డు పర్యటనల్లో ఆయన పలు కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటిపైపు లీకేజీ ఉంటే వెంటనే ఆరోగ్య శాఖ కానీ మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా సర్వేయర్ డాక్టర్ మరియంబి నేతృత్వంలో జిల్లా కలరా బృందం నీటిని పరీక్షిస్తోందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో నీరు నిల్వ ఉండే సంపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిలిచి ఉన్న నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత కనీసం 20సెకెన్ల పాటు సబ్బు నీటితో చేతులు కడుక్కోవాలన్నారు రోడ్డు ప్రక్కన ఉన్న ఆహారాన్ని తినకూడదని, తాగునీటి సరిగ్గా సీలు చేయాలని, బాధిత ప్రజలు శుభ్రమైన నీటితో తయారుచేసిన ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలన్నారు. వాంతులు, విరేచనాలు ఎదురైతే తక్షణమే చికిత్స పొందాలన్నారు. ఈసందర్భంగా మరిస్వామి మఠంనగర్ ఆరోగ్యకేంద్ర అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ ఆఫీసర్ సౌజన్య, డాక్టర్ మహ్మద్, జిల్లావైద్యాశాఖాధికారి ఈశ్వర్ దాసప్ప,డాక్టర్ విశాలక్షి,సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ శివకుమార్, తిప్పేస్వామి, ఉమాదేవి, సవిత, మంజులమ్మ, నాగరాజ్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే


ఉపకాలువను ఎక్స్‌కవేటర్‌తో శుభ్రం చేయిస్తున్న దృశ్యం

కంప్లి, జూలై9(ఆంధ్రజ్యోతి) : కంప్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గణేష్ రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నారని అఖిల కర్ణాటక వికాస జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం గౌరమ్మ చెరువు, ఇట్లాపుర చెరువు కింద వుండే ఉపకాలువలు పరిశుభ్రం చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశామన్నారు. జరుగుతున్న పనుల వద్ద మంజునాథ, శీనప్ప, రాజా, ఉలిగప్ప, మంజునాథ, శేఖర్ ఉన్నారు.

కృష్ణానదికి పెరిగిన వరద

రాయచూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఎగువ కురుస్తున్న భీఆరీ వర్షాలకు తోడు నారాయణపూర్ జలాశయం నుంచి పెద్ద ఎత్తున నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో కృష్ణనదికి వరద ప్రవాహం ఉధృతమైంది. బుధవారం ఉదయం 1లక్ష 8 వేల క్యూసెక్కుల నీరు నారాయణపూర్ నుంచి విడుదల కావడంతో ఒక్కసారిగా నది ప్రవాహం పెరిగి జిల్లాలోని మూడు కృష్ణనది నడిగడ్డ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వీటిలో కడకరగడ్డా, మాదరగడ్డా, వెంకమ్మగడ్డల్లో దాదాపు 10కి పైగా కుటుంబాలు చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. వ్యవసాయ పనుల కోసం నడిగడ్డకు వెళ్లిన రైతులు, వారి కుటుంబాలు వరద ప్రవాహం పెరగడంతో నది దాటే అవకాశం లేకా అక్కడే చిక్కుకుపోయారు. ఇలాంటి వారిలో కొంతమందికి జ్వరం ఉన్నట్లు సమాచారం రావడంతో అధికారులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. దీనికి తోడు సంచార వైద్యశాలను అందుబాటులో ఉంచి వారికి వైద్య సేవలందించే ఏర్పాట్లు చేపట్టారు.


బళ్లారిలో జేసీటీయూ నిరసనలో పాల్గొన్న కార్మిక సంఘాలు


కంప్లి అంబేడ్కర్ సర్కిల్‌లో బైఠాయించిన కార్మికులు


సిరుగుప్ప నిరసనలో అంగన్‌వాడీలు..

గళమెత్తిన కార్మికులు

బళ్లారి సిటీ, జూలై 9(ఆంధ్రజ్యోతి): భారత్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. తమ డిమాండ్ల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు గళమెత్తి నినాదాలు చేశాయి. బుధవారం నగరంలోని గాంధీభవన్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఊరేగింపుతో కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారీ కార్మిక నియమావళిని రద్దు చేయాలని జేసీటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి, సోమశేఖర్‌గౌడ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటల పెంపును, గత ప్రభుత్వం తీసుకోవచ్చిన వ్యవసాయ చట్టాలను కొనసాగిస్తోందన్నారు. అభివృద్ధి పేరుతో ఆది హద్దులోని భూసేకరణకు పాల్పడుతోందన్నారు. ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాలని, మహిళలకు ప్రమాదకరమైన ఫ్యాక్టరీ ప్రదేశాలలో మహిళలకు రాత్రి షిఫ్టుల పరిమితిని తొలగించాలని కోరారు. ఈసందర్భంగా సీనియర్ కార్మిక నాయకులు టీజీ.విఠల్,ఆశావర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగలక్ష్మి, ఇల్‌ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సూర్యానారాయణ,బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మల్లికార్జున, కీర్తిరాజ్, సురేశ్, గోవింద్, కృష్ణప్ప, చంద్రకుమారి, ఈశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

కంప్లిలో..

కంప్లి, (ఆంధ్రజ్యోతి): కూలీ కార్మికులకు సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలంటూ వివిధ సంఘాల నేతలు కంప్లి పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గుడిమని కరెప్ప బండి బసవరాజు వసంతరాజ్ కాలే మాట్లాడుతూ తొలి కార్మికులకు అంగన్‌వాడీ గ్రామ పంచాయతీ సిబ్బందికి తదితర మిత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సరైన వసతులు లేక ఎంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నాగరాజు, రంగన్న, మైబు, పొన్నూరు రాజాసాబ్ లక్ష్మీదేవి, లత, పుష్పలత, మంజుళ, కాళమ్మ, ఆదిలక్ష్మీ సంఘ సంస్థ నేతలు పాల్గొన్నారు.

సిరుగుప్పలో..

సిరుగుప్ప, (ఆంధ్రజ్యోతి) : సబ్ రిజిస్ట్రార్‌ను తక్షణమే వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని సీఐటీయు నాయకులు సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. హైస్కూలు గ్రౌండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. గాంధీజీ సర్కిల్‌లో రాస్తారోకో చేశారు. అనంతరం పోలీసులు సీఐటీయు నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందన్నారు. సీఐటీయూ నాయకులు చిత్తయ్య, ఓబుళేషప్ప, బసవరాజు, నాగరాజు, ఉలిగప్ప, రాజా, ఖాజా, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొని డిప్యూటీ తహసీల్దార్ సిద్దార్థకు వినతిపత్రం అందజేశారు.

హోసూరు జోన్


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్

రెడ్డిపట్టిలో సమస్యలు ఆలకించిన కలెక్టర్

హోసూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి జిల్లా ఉత్తంగరై తాలూకా కల్లవి ఇన్నర్ సర్కిల్‌లోని రెడ్డిపట్టి గ్రామంలో ప్రజాసంబంధాలు ప్రాజెక్టు శిబిరంలో ప్రజల సమస్యలు ఆలకించారు. బుధవారం ఏర్పాటైన శిబిరానికి కలెక్టర్ దినేశ్‌కుమార్ పాల్గొని వినతులు స్వీకరించారు. ఇదే సందర్భంగా లబ్ధిదారులకు మినీ కిట్‌లతోపాటు వ్యవసాయ ఇన్‌ఫుట్ సబ్సిడీలు అందచేశారు. కృష్ణగిరి రెవెన్యూ డివిజనల్ కమిషనర్ షాజహాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (సామాజిక భద్రతా పథకం) ధనంజయన్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కాళియప్పన్, మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మ' పథకంపై జాగృతి

హోసూరు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణకేంద్రంలో వ్యవసాయశాఖ ద్వారా అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజిమెంట్ ఏజెన్సీ (ఆత్మ) పథకం కింద రైతులకు జాగృతి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సహాయక డైరెక్టర్ భువనేశ్వరి సమావేశానికి హాజరై పంటల సాగులో పాటించే సాంకేతిక విధానాలు, తదితర అంశాలపై వివరించారు. పంచగవ్యం, జీవామృతం, వర్మీకంపోస్టు, సహజకీటకాల నియంత్రణ తయారీ పద్ధతులు తెలియచేశారు. బయో ఫెర్టిలైజర్‌లు, సూక్ష్మ పోషక ఎరువుల ప్రయోజనాలను, బిందుసేద్యం ప్రాధాన్యతను వివరించారు. సబ్సిడీ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉప వ్యవసాయ అధికారి మురుగేసన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డైరెక్టర్ భువనేశ్వరి


నిరసనలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు

డిమాండ్ల సాధనకు కార్మికుల నిరసన

హోసూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మికసంఘాల పిలుపుతో ఏఐటీయూసీ నేతృత్వంలో బుధవారం భారీ నిరసన చేపట్టారు. నగరంలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. మేయర్ సత్య, ఎమ్మెల్యే ప్రకాశ్‌లు ఆందోళనకారులకు మద్దతుగా నిలిచారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించరాదని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కనీస వేతనం రూ.20వేలుగా నిర్ణయించాలని, కనీస పెన్షన్ రూ.9వేలుగా ఉండాలని డిమాండ్ చేశారు. వెయ్యిమందికిపైగా ఆందోళనకారులు నిరసనలో పాల్గొనడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కౌన్సిల్ కార్యదర్శి గోపాలకృష్ణన్ అధ్యక్షత వహించగా ఐఎన్‌టీయూసీ బుధచలం, ఏఐటీయూసీ మాధయన్, సీఐటీయూ శ్రీధర్ పాల్గొన్నారు.

చెత్తాచెదారంతో ప్రజలకు ఇబ్బందులు


అంగన్‌వాడీ కేంద్రం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

సిరుగుప్ప, జూలై9(ఆంధ్రజ్యోతి): సిరుగుప్ప నగర పరిధిలో అపరిశుభ్రత విలయతాండవం చేస్తోంది. పట్టణంలోని 24వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద విచ్చలవిడిగా చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ మార్గంలో వెళ్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలకు దుర్వాసన కలుగుతున్నా నగర సభ అధికారులు పట్టించుకోవడం లేదు. తక్షణమే ఈ చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా వుంచాలని ప్రజలు కోరుతున్నారు.

యువతలో దేశభక్తిని మేల్కొల్పాలి

● ఏబీవీపీ నాయకుడు డాక్టర్ గౌరీ శంకర్


రక్తదానం చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

బళ్లారి సిటీ జూలై 9(ఆంధ్రజ్యోతి): యువతలో దేశభక్తి మేల్కొల్పాలని, యువతతోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని ఏబీవీపీ నాయకులు డాక్టర్ గౌరీ శంకర్ అన్నారు. బుధవారం బళ్లారి కార్యాలయంలో ఏబీవీపి 77 సంవత్సరాల సంస్థాపన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గౌరీ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జ్ఞానం, ధర్మం, ఐక్యత యొక్క ఆదర్శాలను విద్యార్థి సంఘానికి తెలియజేసే ఏబీవీపీ కృషి ప్రశంసనీయం, దేశ యువతను జాతి మార్గంలో నడవడానికి దేశభక్తిని మేల్కోల్పడానికి ప్రేరిపించాలన్నారు. దేశ వ్యతిరేక కర్యాకరాలపాలను ఖండించడంలో విద్యార్థి స్నేహపూర్వక క్యాంపస్‌లను సృష్టించడంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఏబీవీపి దేశంలోని ప్రతి మూలలోని యువ ప్రతిభను గుర్తించి వారికి మంచి వేదికను సృష్టిస్తోందన్నారు. ఏబీవీపీ బళ్లారి డివిఆజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజ్ బటగేరా వివేకానంద జీవిత ఆదర్శాలను ,సూత్రాలను విద్యార్థుల హృదయాల్లో ఎల్లప్పుడూ నింపిన పరిషత్ 76సంవత్సరాలను పూర్తి చేసుకుందన్నారు. ఏబీవీపీ స్థాపన దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లాఆర్గనైజర్ భరత్, జిల్లాకన్వీనర్ దిలీప్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరవింద్, నగర కార్యదర్శి కార్యకర్తలు దర్శన్, కిరణ్‌గౌడ, మారుతి, సాగర్, రూపాలికా, కోమలిక, నవ్యశ్రీ, మణికంఠ, దీరజ్, పూజ, అంజనేయ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.